క్లుప్తంగా

కలెక్టర్‌కు వేడుకోలు



చిన్నగూడూరు: దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మండల కేంద్రానికి వచ్చిన కలెక్టర్‌కి నిరుపేద కుటుంబానికి చెందిన ఎల్లమ్మ తన కుమారుడి ఆరోగ్య పరిస్థితిని వివరించింది. మండల కేంద్రానికి చెందిన గంగాధరి ఎల్లమ్మ కుమారుడు సందీప్ రెండు కిడ్నీలు పాడైపోయాయి. తన గోడును కలెక్టర్ పాదాలపై పడి విన్నవించింది. డయాలసిస్ కోసం వారానికి మూడు రోజులు వరంగల్‌కు వెళ్లాల్సి వస్తుందని, ఖర్చులకు డబ్బులు సరిపోవడం లేదని, రవాణా ఖర్చులు అదనపు భారం పడుతుందని తెలిపింది. మహబూబాబాద్‌లో వైద్యం అందించాలని కోరగా స్పందించిన కలెక్టర్ అధికారులను ఆదేశించారు.

నేడు మానుకోటకు బల్మూరి వెంకట్

మహబూబాబాద్ రూరల్: ఎన్‌ఎస్‌యూఐ రాష్ట్ర అధ్యక్షుడు బల్మూరి వెంకట్ మహబూబాబాద్ జిల్లా కేంద్రానికి సోమవారం సాయంత్రం 4గంటలకు రానున్నారని ఎన్‌ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షుడు షేక్ రియాజ్ అన్సారీ ఆదివారం తెలిపారు. మాజీ కేంద్ర మంత్రి పోరిక బలరాంనాయక్ క్యాంపు కార్యాలయం వద్ద జిల్లా స్థాయి కార్యకర్తలతో రాజీవ్ గాంధీ క్విజ్ కాంపిటేషన్ సమావేశంతోపాటు కొత్తగా ఏర్పాటు చేయబోయే అసెంబ్లీ, మండల కమిటీలపై సమీక్ష సమావేశం నిర్వహిస్తారన్నారు. పార్టీ విద్యార్థి విభాగం నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

బహుజనులంతా ఏకమవ్వాలి



తొర్రూరు: నియోజకవర్గంలో మార్పు కోసం బహుజనులంతా ఏకమవ్వాలని బీఎస్పీ పాలకుర్తి అసెంబ్లీ అధ్యక్షుడు జిలుకర రవికుమార్ తెలిపారు. ఆదివారం డివిజన్ కేంద్రంలో బీఎస్పీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. పార్టీ తొర్రూరు మండల అధ్యక్షుడిగా వేల్పుల సంపత్ ఎన్నికయ్యారు. జిల్లా ఇన్‌చార్జ్ నీర్మాల రత్నం, జిల్లా అధ్యక్షుడు బసవగళ్ల సిద్ధన్నలతో కలిసి రవికుమార్ మాట్లాడారు. కార్యక్రమంలో నాయకులు సాగర్, మధు, యాకన్న, ప్రకాశ్ పాల్గొన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

మహబూబాబాద్ అర్బన్: జిల్లా కేంద్రంలోని తెలంగాణ మైనార్టీ రెసిడెన్షియల్ బాలుర జూనియర్ కళాశాలలో ఇంటర్ ద్వితీయ సంవత్సరంలో ఎంపీసీ, బైపీసీ గ్రూప్‌లో బ్యాక్‌లాక్ సీట్లను దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు మైనార్టీ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఇమాముద్దీన్ ఆదివారం తెలిపారు. ముస్లింకు 31, క్రిస్టియన్లు 05, జైనులకు 01, పార్సీలకు 01, బుద్ధులకు 01, సిక్కులకు 01, ఎస్సీలకు 01, బీసీలకు02, ఓసీ 02 అవకాశం ఉందన్నారు. జూన్ 16న కళాశాలలో దరఖాస్తు చేసుకోవాలన్నారు. వివరాలకు జిల్లా కేంద్రంలోని హీరో షోరూం భవనంలో సంప్రదించాలన్నారు.

ఆగి ఉన్న లారీని ఢీకొట్టిన డీసీఎం

దంతాలపల్లి: మండలకేంద్రంలో ఆదివారం తెల్లవారు జామున వరంగల్ ఖమ్మం జాతీయ రహదారిపై ఆగి ఉన్న లారీని డీసీఎం ఢీకొట్టిన సంఘటన చోటు చేసుకుంది. ప్రత్యక్ష సాక్షుల కథనం ప్రకారం.. ఖమ్మం వైపు నుంచి వరంగల్ వైపునకు వెళ్తున్న లారీ డ్రైవర్ తన సొంత పనుల నిమిత్తం మండల కేంద్రంలో ఆగాడు. విశాఖపట్టణం నుంచి హైదరాబాద్ ఇంటి సామన్లతో వెళ్తున్న డీసీఎం వెనుక నుంచి వచ్చి ఆగి ఉన్న లారీని ఢీకొట్టింది. దీంతో డీసీఎం డ్రైవర్‌కు స్వల్ప గాయాలు కాగా, సామన్లు తీసుకెళ్తున్న వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. తీవ్రగాయాలైన వ్యక్తి విశాఖపట్టణానికి చెందిన శ్రీధర్‌ను చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు.

చికిత్స పొందుతున్న వ్యక్తి మృతి

నర్సింహులపేట: రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తి చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందాడు. ఎస్సై మంగీలాల్ కథనం ప్రకారం .. మండలంలోని గున్నెపల్లి గ్రామానికి చెందిన మల్లేశం పనుల నిమిత్తం బైక్‌పై వంతడపల మీదుగా గత గురువారం చిల్లంచర్లకు వెళ్తుండగా ఇటుక బట్టీల వద్ద ప్రమాదవశాత్తు బైక్‌పై నుంచి కింద పడ్డాడు. చికిత్స నిమిత్తం మహబూబాబాద్‌కు తరలించారు. పరిస్థితి విషమించడంతో వరంగల్‌కు తరలించారు. చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతుడి భార్య యాకేశ్వరీ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

గాలివాన బీభత్సం..

పెద్దవంగర: మండలంలోని పలు గ్రామాల్లో శనివారం సాయంత్రం నుంచి రాత్రి వరకు గాలివాన బీభత్సం సృష్టించింది. ఈదురు గాలులు వీచడంతో రోడ్లపై చెట్ల కొమ్మలు విరిగి పడ్డాయి. రాకపోకలకు అంతరాయం కలిగింది. మండలంలోని రామచంద్ర తండా పరిధిలోని రంగీ తండాకు చెందిన జాటోతు సురేందర్ నాయక్ ఇంటికప్పు రేకులు లేచిపోయి ఇంట్లో ఉన్న అతని తల్లి సరోజపై సిమెంట్ ఇటుక పడి తీవ్రగాయాలు కాగా ఆసుపత్రిలో చికిత్స పొందుతుంది. ఆదివారం రోజంతా విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. మండలంలోని ఆయా గ్రామాల్లో 15 విద్యుత్ స్తంభాలు ధ్వంసం అయినట్లు విద్యుత్ ఏఈ రమేష్ తెలిపారు. మండలంలో 6 సెంటీ మీటర్ల వర్షపాతం నమోదైనట్లు తహసీల్దార్ రమేష్ బాబు తెలిపారు. పెద్దవంగర సర్పంచ్ లక్ష్మి రామయంద్రయ్య శర్మ, బొమ్మకల్లు ఎంపీటీసీ రవీందర్ నాయక్ బాధిత కుటుంబాలను పరామర్శించారు.

ప్రభుత్వం ఆదుకోవాలి

దంతాలపల్లి: మండలం పెద్దముప్పారం తదితర ప్రాంతాలలో శనివారం సాయంత్రం కురిసిన గాలివానలతో నష్టపోయిన వారిని ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని సీపీఐ ఎంఎల్ ప్రజాపంథా తొర్రూరు డివిజన్ నాయకులు ఊడుగులాములు అన్నారు. ఆదివారం మండలంలో పెద్దముప్పారం గ్రామంలో గాలివానలకు ఇంటిపై కప్పులు ఎగిరిపోయిన వారి ఇళ్లను నాయకులతో కలిసి పరిశీలించారు. రైతుల మామిడి తోటలు విరిగిపోయాయని నష్టపరిహారం ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు వెంకన్న, ప్రవీణ్, మధు తదితరులు పాల్గొన్నారు.



పెద్దవంగర: రంగీతండాలో ధ్వంసమైన సురేందర్ నాయక్ ఇల్లు

నష్టపరిహారం అందేలా చూస్తాం..

మండలం పెద్దముప్పారం గ్రామంలో శనివారం సాయంత్రం కురిసిన గాలివానకు నష్టపోయిన కుటుంబాలను ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు ఆర్ఐ నిజాముద్దీన్ ఆదివారం పరిశీలించారు. పెద్ద మొత్తంలో నష్టం జరిగిందని నివేదికను ఉన్నత అధికారులకు పంపి బాధితులకు పరిహారం అందేల చూస్తామని తెలిపారు. కార్యక్రమంలో వీఆర్ఏలు ప్రసన్న, నారాయణ పాల్గొన్నారు.

కూలిన చెట్లు

నెల్లికుదురు: గాలివానకు ప్రధాన రహదారిపై చెట్లు విరిగిపడడంతో శనివారం రాత్రి వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. నెల్లికుదురు మహబూబాబాద్‌కు వెళ్లే ప్రధాన రహదారిపై అక్కడక్కడ చెట్లు విరిగి పడ్డాయి. దీంతో ఎస్సై కనుకుల క్రాంతికిరణ్ పోలీసు సిబ్బందితో చెట్లను జేసీబీ సహాయంతో తొలగించి వాహనాలకు అంతరాయం లేకుండా చేశారు.

తొర్రూరు రూరల్: మండలంలోని పలు గ్రామాల్లో గాలివాన బీభత్సం సృష్టించింది. శనివారం రాత్రి మండలంలోని పలు గ్రామాల్లో గాలివానతో చెట్లు, విద్యుత్ స్తంభాలు విరిగిపడ్డాయి. దీంతో విద్యుత్‌కు అంతరాయం ఏర్పడింది. అమర్‌సింగ్ తండా, ఫత్తేపురం గ్రామాల్లో ఇళ్లు పాక్షికంగా దెబ్బతిన్నాయి.



దంతాలపల్లి: ధ్వంసమైన ఇంటిని పరిశీలిస్తున్న అధికారి



నెల్లికుదురు: కూలిన చెట్టు



తొర్రూరు రూరల్: అమర్‌సింగ్ తండాలో విరిగిన విద్యుత్ స్తంభం

ఎమ్మెల్యే రెడ్యాకు ప్రశ్నల వర్షం..

- డబుల్ బెడ్రూం ఇళ్లు ఇవ్వాలని ప్రజల డిమాండ్
- తాగునీరు, విద్యుత్ సమస్యలు పరిష్కరించాలని వినతుల వెల్లువ
- ప్రజల విన్నపాలు వింటూ, హామీలిస్తూ ఎమ్మెల్యే పర్యటన కొనసాగింపు



ఇళ్లు కావాలని ఎమ్మెల్యేను అడుగుతున్న ప్రజలు

మరిపెడ రూరల్: మరిపెడ మండలం డీఎస్సార్‌జెండాల్‌తండా, బుర్హాన్‌పురం, గిరిపురం గ్రామాల మీదుగా రెండో రోజు ఆదివారం చేపట్టిన ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్ పర్యటన కొనసాగింది. ఆయా గ్రామాల గిరిజన ప్రజలు ఎమ్మెల్యేకు మౌలిక సమస్యలపై ప్రశ్నల వర్షం కురిపించడంతో ఉక్కిరిబిక్కిరయ్యాడు. ఆయా గ్రామాల్లో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన, ప్రారంభం, ప్రజల ప్రశ్నల వర్షంతో పర్యటను కొనసాగింది. ముందుగా డీఎస్ఆర్ జెండాల్ తండా గ్రామ పంచాయతీ పరిధిలోని కోమటికుంటతండా పర్యటనకు వచ్చిన ఎమ్మెల్యేను అక్కడి గిరిజన ప్రజలు తమకు డబుల్ బెడ్రూం ఇళ్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. తమ తండాలో ఉన్న బోర్ మోటార్‌ను సర్పంచ్ ఎత్తుకెళ్లాడని, దీంతో తాగునీటికి ఇబ్బందులు పడుతున్నామని ఎమ్మెల్యే ఎదుట ఆగ్రహం వ్యక్తం చేశారు. స్పందించిన ఎమ్మెల్యే వారం రోజుల్లో తాగునీటి సమస్య పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. అర్హులైన వారికి డబుల్ ఇళ్లు మంజూరు చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. బుర్హాపురంలో కొందరు అర్హులకు పెన్షన్ రావడం లేదని ఎమ్మెల్యే ప్రశ్నించారు. అర్హులైన వారి దరఖాస్తు చేసుకుంటే త్వరలో వారికి కూడా వస్తాయని చెప్పారు. రెండు వేలు వచ్చే ఆసరా పెన్షన్ దారులకు కూడా త్వరలో సీఎం కేసీఆర్ ద్వారా తీపి కబురు అందవచ్చని ఎమ్మెల్యే ప్రజలకు చెప్పారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడిపూడి నవీన్, ఎంపీపీ గుగులోతు అరుణరాంబాబు, జెడ్పీటీసీ తేజావత్ శారదరవీందర్ నాయక్, ఓడీసీఎంఎస్ చైర్మన్ మహేందర్‌రెడ్డి, మాజీ ఎంపీపీ గుగులోతు వెంకన్న, నాయకులు రామడుగు అచ్యుత్‌రావు, రావుల వెంకట్‌రెడ్డి, మచ్చ వెంకటనర్సు పాల్గొన్నారు.

నన్ను అడ్డుకోవడానికి ప్రత్యర్థులు ప్రయత్నిస్తున్నారు..

గ్రామాల్లో చేపట్టిన నా పర్యటనను అడ్డుకోవడానికి ప్రత్యర్థులు ప్రయత్నిస్తున్నారు.. దీనికి కొందరికి తాగుడు పోయించి ఉసిగొల్పుతున్నారని ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్ అన్నారు. 40ఏళ్ల నుంచి డోర్నకల్ నియోజకవర్గ ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ సేవ చేస్తున్నానని చెప్పారు. ఎవరికి భయపడేది లేదని, ప్రజలను ఓటు అడిగే హక్కు నాకే ఉందన్నారు. ఎమ్మెల్యే టికెట్ వచ్చేది నాకే.. ఇక్కడ గెలిచేది నీనేనని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

ఖమ్మం సభతో బీజేపీ సత్తా చాటుదాం



గూడూరు: సమావేశంలో మాట్లాడుతున్న శ్రీవర్ధన్ రెడ్డి

గూడూరు: ఈనెల 15 న ఖమ్మం జిల్లాలో జరిగే సభతో తెలంగాణలో బీఆర్‌ఎస్‌ను ఎదిరించే సత్తా బీజేపీకే ఉందని కేసీఆర్‌కు కనువిప్పు కల్గించాలని పార్టీ రాష్ట్ర నాయకుడు ఎస్.శ్రీవర్ధన్‌రెడ్డి అన్నారు. మండలంలోని మచ్చర్లలో ఆదివారం జరిగిన బీజేపీ మండల కార్యకర్తల సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడారు. తెలంగాణను అభివృద్ధి చేస్తానని అధికారమెక్కిన సీఎం కేసీఆర్ ఏం చేసాడో ప్రజలకు చెప్పాలన్నారు. అదే విధంగా 9 ఏళ్ల బీజేపీ మోదీ ప్రభుత్వం సాధించిన విజయాలేంటో ప్రజలకు తెలిసిపోయిందన్నారు. కేంద్ర నిధులను రాష్ట్ర అభివృద్ధికి ఉపయోగించుకుంటున్న కేసీఆర్, ప్రజలను ఇంకా నమ్మించి మోసం చేసేందుకు ప్రయత్నిస్తున్నాడని ఆరోపించారు. ప్రధాని మోదీ సాధించిన విజయాలను ఖమ్మంలో జరిగే సభలో ప్రజలకు అర్థం అయ్యేలా బీజేపీ అగ్రనేత, కేంద్ర హోం మంత్రి అమిత్‌షా వివరిస్తారని తెలిపారు. కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు మోతీలాల్ నాయక్, మేరెడ్డి సురేందర్, మేరుగు మల్లయ్యగౌడ్, చెల్పూరు శ్రీశైలం, పడాల నాగరాజు, మల్లేష్‌యాదవ్, యాకయ్యగౌడ్, భాస్కర్‌నాయక్, తదితరులు పాల్గొన్నారు.

సభను జయప్రదం చేయాలి

బయ్యారం: ఈనెల 15న ఖమ్మంలో నిర్వహించనున్న కేంద్ర హోంమంత్రి అమిత్‌షా బహిరంగ సభను జయప్రదం చేయాలని బీజేపీ ఇల్లందు నియోజకవర్గ కన్వీనర్ గోపికృష్ణ పిలుపునిచ్చారు. ఆదివారం బయ్యారంలో నిర్వహించిన పార్టీ సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో పార్టీ అధికార ప్రతినిధి రామచంద్రనాయక్, నాయకులు వెంకటేశ్వర్లు, శ్యాంసుందర్, మహేష్, రుద్రయ్య, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

'ఏం సాధించారని సంబురాలు'

నెల్లికుదురు: రాష్ట్రం ఏర్పడి రెండు దశాబ్దాలు దాటుతున్న ప్రజల ఆకాంక్షలు నేరవేర్చలేని సీఎం ఏం సాధించారని ఈ సంబురాలు జరుపుతున్నారని సీపీఐ(ఎంఎల్) ప్రజాపంథా తొర్రూర్ డివిజన్ కార్యదర్శి ముంజంపల్లి వీరన్న ప్రశ్నించారు. ఆదివారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈనెల 12న మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయం ముందు జరిగే ధర్నారు విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మండల కార్యదర్శి ఇరుగు అనిల్, నాయకులు యాకయ్య, రంగయ్య, తదితరులు పాల్గొన్నారు.

జలాభిషేకం

దంతాలపల్లి: మండలం దాట్ల గ్రామంలో బొడ్రాయి పునఃప్రతిష్ఠాపనలో భాగంగా ఆదివారం గ్రామానికి బొడ్రాయి, ముత్యాలమ్మ, విగ్రహాలను తీసుకువచ్చారు. గణపతి పూజలు నిర్వహిచి, విగ్రహాలకు జలాభిషేకం చేశారు.

కొత్తగూడెం తరలిన సీపీఐ శ్రేణులు



కురవి: కొత్తగూడెం వెళ్తున్న నాయకులు



మహబూబాబాద్ రూరల్: కొత్తగూడెం వెళ్తున్న సీపీఐ నాయకులు

కురవి: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజావ్యతిరేక విధానాలపై కొత్తగూడెంలో సీపీఐ చేపట్టిన ప్రజాగర్జన సభకు కురవి మండలం నుంచి ఆదివారం ప్రత్యేక వాహనాల్లో భారీగా తరలివెళ్లారు. ఈసందర్భంగా సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్‌రెడ్డి మాట్లాడుతూ.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల హామీలను అమలు చేయడంలో విఫలం అయ్యారని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు పోగుల శ్రీనివాస్, మారగాని బాలకృష్ణ, కన్నె వెంకన్న, బుర్ర సమ్మయ్య, అబ్దుల్‌రషీద్, మల్లెపాక యాకన్న, దొంతు రామ్మూర్తి పాల్గొన్నారు.

మహబూబాబాద్ రూరల్: కొత్తగూడెం పట్టణంలో లక్ష మందితో నిర్వహించిన ప్రజా గర్జన సభకు జిల్లా కేంద్రం నుంచి సీపీఐ ల్లా కార్యదర్శి బి.విజయసారథి, సీపీఐ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి.అజయ్ సారథిరెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం వేలాది మంది ప్రత్యేక రైలు ద్వారా తరలివెళ్లారు. కార్యక్రమంలో పెరుగు కుమార్, రేశపల్లి నవీన్, చింతకుంట్ల వెంకన్న, కట్లోజు పాండురంగాచారీ, వరిపెల్లి వెంకన్న పాల్గొన్నారు.

గార్ల: భద్రాద్రి కొత్తగూడెంలో ఆదివారం జరుగనున్న సీపీఐ ప్రజాగర్జన బహిరంగ సభకు గార్ల మండలం నుంచి వాహనాల ద్వార సీపీఐ పార్టీ శ్రేణులు భారీగా తరలివెళ్లారు. సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు కట్టిబోయిన శ్రీనివాసరావు, మండల కార్యదర్శి జంపాల వెంకన్న, రాగం రమేష్, కృష్ణమూర్తి, తదితరులు ఉన్నారు.

కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం



మరిపెడ రూరల్: వీరారంలో..



కేసముద్రం: ఇనుగుర్తి మండల కేంద్రంలో..

మరిపె రూరల్: దివ్యాంగులకు పెన్షన్ పెంచడంపై సంఘం ఆధ్వర్యంలో కేసీఆర్ చిత్ర పటానికి ఆదివారం పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో తొనుకనూరి వీరన్న, దర్శనం పుల్లయ్య, పోకబత్తిని చిన్న, వీరస్వామి, నాగరాజు, తాళ్ల శ్రీను, తొనుకునూరి మల్లయ్య పాల్గొన్నారు.

కేసముద్రం: దివ్యాంగుల పెన్షన్‌ను మరో రూ.1000లకు పెంచుతూ నిర్ణయం తీసుకోవడం పట్ల హర్షిస్తూ ఆదివారం ఇనుగుర్తి మండల కేంద్రంలో సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు దేవులపల్లి సునీల్‌కుమార్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో సర్పంచ్ దార్ల రాంమూర్తి, గ్రామ బీఆర్‌ఎస్ అధ్యక్షుడు చంద్రయ్య పాల్గొన్నారు.

డోర్నకల్: దివ్యాంగులకు పింఛన్‌ను అదనంగా వెయ్యి రూపాయలు పెంచడాన్ని హర్షిస్తూ దివ్యాంగుల సంఘం ఆధ్వర్యంలో ఆదివారం మండల కేంద్రంలో సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వాంకుడోత్ వీరన్న, వైస్ చైర్మన్ కేశబోయిన కోటిలింగం, సంఘ నాయకులు మోహన్‌రావు, మోహన్, ఉపేందర్, మోతీలాల్, శ్రీను, చంద్రకళ, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



డోర్నకల్: పాలాభిషేకం చేస్తున్న చైర్మన్ వీరన్న

ఎర్రబెల్లితోనే నియోజకవర్గ అభివృద్ధి



మాట్లాడుతున్న ఉషా దయాకర్‌రావు

తొర్రూరు రూరల్: రాష్ట్ర మంత్రి దయాకర్‌రావు సహకారంతో పాలకుర్తి నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ చైర్‌పర్సన్ ఉషా దయాకర్‌రావు అన్నారు. ఆదివారం మండలంలోని మాటేడు గ్రామంలో ఫత్తేపురం, పోలెపల్లి, మాటేడు గ్రామాల బీఆర్‌ఎస్ ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఉషా దయాకర్‌రావు మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ నాయకత్వంలో మంత్రి దయాకర్‌రావు పాలకుర్తి నియోజకవర్గంలోని ఆరు మండలాల్లో ప్రగతి పరవళ్లు తొక్కుతుందన్నారు. పార్టీలకు అతీతంగా మంత్రి సహకారంతో పేదలకు గృహాలు అందిస్తామని తెలిపారు. సంక్షేమ పాలనతో ప్రజలను కంటికి రెప్పలా కాపాడుకుంటున్న బీఆర్‌ఎస్ పార్టీని కాపాడుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ తూర్పాటి చిన్న అంజయ్య, జెడ్పీటీసీ మంగళపల్లి శ్రీనివాస్, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు పసుమర్తి సీతారాములు, ఈజీఎస్ రాష్ట్ర డైరెక్టర్ లింగాల వెంకట నారాయణగౌడ్, సర్పంచులు వల్లపు శోభ, పందుల యాకయ్య, ఎంపీటీసీలు ధీకొండ కవిత, మండల కోఆర్డినేటర్ అనుమాండ్ల దేవేందర్‌రెడ్డి, వైస్ ఎంపీపీ ఇట్టి శ్యామ్ సుందర్‌రెడ్డి, ఏఎంసీ చైర్‌పర్సన్ పసుమర్తి శాంత, కోఆప్షన్ సభ్యుడు అంకూస్, నాయకులు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

వేసవి సెలవులు పొడిగించాలి

గార్ల: అధిక ఉష్ణోగ్రతలు, ఎండతీవ్రత ఎక్కువ ఉన్నందున ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు వేసవి సెలవులువారం రోజులు పెంచాలని ఎల్‌హెచ్‌పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.సురేష్‌నాయక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం గార్లలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సమావేశంలో సంఘం నాయకులు అనీల్, కృష్ణ, హర్ష, శివ, రవి, అర్జున్, ఉదయ్, తదితరులు పాల్గొన్నారు.

సర్పంచ్‌కు మాతృవియోగం

డోర్నకల్: మండలంలోని చాప్లాతండా సర్పంచ్ బానోత్ పాండునాయక్ తల్లి దమ్లీ(95) శనివారం అనారోగ్యంతో మృతి చెందింది. మృతురాలికి ముగ్గురు కుమారులు, ముగ్గురు కుమార్తెలు ఉన్నారు. ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్ మృతదేహానికి నివాళులర్పించి, బాధిత కుటుంబాన్ని పరామర్శించారు.

భద్రాచలం తరలిన ఆదివాసీలు

కొత్తగూడ: బీసీ తెగలను ఎస్టీ జాబితాలో కలుపుతూ చేసిన అసెంబ్లీ తీర్మానం రద్దు చేయాలని కోరుతూ ఆదివాసీ సంక్షేమ పరిషత్ ఆధ్వర్యంలో భద్రాచలంలో నిర్వహించే బహిరంగ సభకు మండలం నుంచి ఆదివాసీలు తరలివెళ్లారు. సంఘం జాతీయ అధ్యక్షుడు దాట్ల నాగేశ్వర్‌రావు, నాయకులు పాల్గొన్నారు.

గంగమ్మ ఆలయాన్ని దర్శించుకున్న మాజీ మంత్రి

మరిపెడ రూరల్: మరిపెడ మండలం తానంచర్ల గ్రామ శివారు పాలేరు వాగు ఒడ్డున ఉన్న గంగమ్మ ఆలయాన్ని మాజీ వైద్య ఆరోగ్య శాఖ మంత్రి టి.లక్ష్మారెడ్డి ఆదివారం దర్శించుకున్నారు.

పాఠశాలలు శుభ్రం

డోర్నకల్: వేసవి సెలవులు పూర్తయిన తరువాత సోమవారం నుంచి తెరుచుకేందుకు ప్రభుత్వ పాఠశాలలను శుభ్రం చేశారు. ముస్తాబయ్యాయి. స్థానిక జెడ్పీహెచ్‌ఎస్‌తోపాటు ప్రభుత్వ పాఠశాలలను మున్సిపాలిటీ పారిశుద్ధ్య సిబ్బంది భవనం తోపాటు తరగతి గదులను శుభ్రపరిచారు.

ఇంటింటా బడిబాట

డోర్నకల్: బడిబాట కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు ఇంటింటికి తిరుగుతూ ప్రచారం నిర్వహిస్తున్నారు. డోర్నకల్, చిలుకోడు ఎంపీపీఎస్ ఉపాధ్యాయులు పాఠశాలల ప్రత్యేకతలను వివరిస్తూ కలర్ బ్రోచర్లు, కరపత్రాలను ముద్రించి విద్యార్థుల ఇళ్లకు వెళ్లి తల్లిదండ్రులను కలిసి పిల్లలను తమ పాఠశాలల్లో చేర్పించాలంటూ ప్రచారం నిర్వహిస్తున్నారు. డోర్నకల్ జెడ్పీహెచ్‌ఎస్ ఉపాధ్యాయులు ఆటోను ఏర్పాటు చేసి మైకు ద్వారా ప్రచారం నిర్వహిస్తున్నారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం



కురవి: మండలంలోని బలపాల శివారు లింగ్యా తండా జీపీలో సీసీ రోడ్డు నిర్మాణ పనులను ఆదివారం ప్రారంభించారు. రూ.5లక్షల వ్యయంతో మాలోత్ రాంజీ ఇంటి నుంచి సీసీ రోడ్డు పనులు ప్రారంభించినట్లు సర్పంచ్ గుగులోత్ రాంలాల్ తెలిపారు. కార్యక్రమంలో ఎంపీటీసీ పిట్టల రమణ, ఉపసర్పంచ్ దేవేందర్, నాయకులు మాలోత్ రవికుమార్, మాలోత్ రమేష్, నవ్వరంజిత్, బుజ్జి, విజయ, లక్ష్మణ్ పాల్గొన్నారు.

విగ్రహ పునఃప్రతిష్ఠాపన వేడుకలు



డోర్నకల్: మండలంలోని గొల్లచర్ల తాటివనంలో ఆదివారం కంఠమహేశ్వరస్వామి విగ్రహ పునఃప్రతిష్ఠాపన వేడుకలు ఘనంగా ప్రారంభమయ్యాయి. మొదటి రోజు గౌడ కులస్థులు బిందెలతో ఊరేగింపు నిర్వహించిన అనంతరం విగ్రహాలకు జలాభిషేకం చేశారు. అనంతరం ఆలయ ఆవరణలో హోమపూజలు నిర్వహించారు. సోమవారం కంఠమహేశ్వరస్వామి, సురమాంబాదేవి, వనం ఎల్లమ్మ, వనం మైసమ్మ విగ్రహాల పునఃప్రతిష్ఠ, బోనాల చెల్లింపు, కల్యాణ వేడుకలు నిర్వహించనున్నారు.

ఎమ్మెల్యేగా పోటీకి సిద్ధం

దంతాలపల్లి: రాబోయే రోజుల్లో డోర్నకల్ నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా పోటీ చేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు నాయకుడు బానోత్ ప్రభాస్ నాయక్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో మాట్లాడుతూ.. 30 సంవత్సరాల నుంచి తీష్ట వేసిన నాయకులు ఆస్తులు పెంచుకున్నారే తప్ప ప్రజల సమస్యలు పట్టించు కోలేదని ఆరోపించారు. నియోజక వర్గంలో ఉన్న 7మండలాలలో విస్తృతంగా పర్యటించి ప్రజల సమస్యలు తీర్చేందుకు కృషి చేస్తా అన్నారు. తిరుపతి, శ్రీకాళహస్తి రోడ్డు ప్రమాదంలో మండల కేంద్రానికి చెందిన నెమ్మది వెంకటమ్మ ఒకే కుటుంబానికి చెందిన 5గురు కుటుంబ సభ్యులు మృతిచెందిన విషయం తెలిసిందే. కాగా ప్రభాస్ నాయక్ వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, 50కేజీల బియ్యం తోపాటు ఆర్థికసాయం చేశాడు.

నూతన కమిటీ ఎన్నిక



నగేష్, అధ్యక్షుడు



శంకర్, ప్రధాన కార్యదర్శి

తొర్రూరు: ఎంప్లాయిస్ వాలీబాల్ అసోసియేషన్ నూతన కమిటీని ఆదివారం డివిజన్ కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షుడిగా గొడిశాల నగేష్, ప్రధాన కార్యదర్శిగా దేవులపల్లి శంకర్, కోశాధికారిగా ఫణీంద్ర, గౌరవ అధ్యక్షులుగా విజయ్‌కుమార్, సమన్వయ కర్తలుగా రాయిపల్లి యాకయ్య, మధుకర్, ఉపాధ్యక్షులుగా జనార్ధన్, సుమన్, నాగరాజు, సహాయ కార్యదర్శులుగా వెంకట్‌రెడ్డి, యాకసాయి, సురేష్, గౌరవ సలహాదారులుగా ఉపేందర్‌రెడ్డి, వెంకన్న, వీరస్వామిలు ఎన్నికయ్యారు.

కాంగ్రెస్‌తోనే అన్నివర్గాలకు న్యాయం



బయ్యారం: కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే అన్నివర్గాలకు న్యాయం జరుగుతుందని పార్టీ ఇల్లందు నియోజకవర్గ నాయకురాలు గుండెబోయిన నాగమణి అన్నారు. గడపగడపకు కాంగ్రెస్ ప్రచార కార్యక్రమంలో భాగంగా ఆదివారం మండలంలోని గురిమెళ్లలో కాంగ్రెస్ పార్టీ వాగ్దానాలకు సంబంధించిన కరపత్రాలు పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆమె స్థానికులను ఉద్దేశించి మాట్లాడారు. మాటలకే పరిమితమవుతున్న కేసీఆర్ ప్రభుత్వంకు రానున్న ఎన్నికల్లో ప్రజలు తగిన గుణపాఠం చెబుతారన్నారు. కార్యక్రమంలో నాయకులు సంపత్, సునీల్, బుచ్చయ్య, లక్ష్మయ్య, లక్ష్మణ్, రాములు, రామకృష్ణ, సుమన్, తదితరులు పాల్గొన్నారు.